# మధురస్వప్నం

సగటు భారతీయుడిలా నేను ఏదీ ఖర్చు పెట్టలేకపోయినా. కాలాన్ని ధారాళంగా వృధా చెయ్యగలను కాబట్టి పడక్కుర్చీలో కూర్చుని కళ్ళు మూశాను

అనగా అనగా పూర్ణచంద్రరావు అన బడే గొప్ప భూస్వామి వుండేవారు. ఆయన దగ్గర వీరేశు అనే నమ్మకస్తుడైన పాలేరు వుండేవాడు. తరతరాల్నించీ ఆ వంశానికి వూడిగం చేస్తూ జన్మ జన్మలకి పాలేరుగానే వుండిపోయాడు వీరేశు. పూర్ణచంద్రరావు గారు భూస్వామిగానే పుట్టి వర్ధిల్లుతున్నాడు.

"కనీసం నా కొడుకు నాలాగ పాలేరు కాకూడదు" అని అనుకున్నాడు వీరేశు.

కొన్నాళ్ళకి వీరేశుకి ఒక కొడుకు

## స్వగతంబు

పుట్టాడు. మర్నాడే పూర్ణచంద్రరావుగార్కి ఒక కొడుకు పుట్టాడు అవకాశం కోసం ఎదురుచూస్తున్న వీరేశు తన పిల్లాడ్ని పూర్ణచంద్రరావుగారింట్లో అమ్మగారి పక్కలో వదిలి. వాళ్ళ పిల్లాడ్ని తీసుకొచ్చి తన భార్య పక్కలో వుంచాడు. (పిల్లల్ని మార్చినట్టు వీరేశుకి. నాకు. మీకు తప్ప మరెవ్వరికీ తెలియదు) పూర్ణచంద్రరావు గారింట్లో పెరుగుతున్న వీరేశు అసలు కొడుకు ప్రసాదుబాబు అతిగారాబంగా పెరుగుతూ వచ్చాడు. పూర్ణచంద్రరావు అసలు కొడుకు భీమారావు వీరేశు ఇంట్లో పాలేరు కొడుకుగానే పెరగసాగాడు. కొన్నాళ్ళకి



—డి. ప్రదీప్ కుమార్, హైదరాబాద్-40

వీరేశుకి కూతురు కూడా పుట్టింది.

తన వంశాన్ని పాలేరుల్లాగా వుంచేసిన పూర్ణచంద్రరావుగారి వారసుడ్ని తన పెంపకంలో పాలేరుగా తయారుచేసి తన కసి తీర్చుకోవాలని వీరేశు మొదట్లో అనుకున్నా అలా చెయ్యలేకపోయాడు. ప్రసాదుబాబు ఎవరో. నిజం తెలియని పూర్ణచంద్రరావు గారు అతడ్నికూడా తనలాగే భూస్వామిని చేద్దామనుకున్నారు.

కొన్నేళ్ళు గడిచాయి. వీరేశు మనసులో తరతరాల సగ ఎంత పేరుకున్నా. అవకాశం అతని చేతుల్లో వున్నా దేవుడిలాంటి వీరేశు భీమారావుని పాలేరుగా చెయ్యలేదు. (వీరేశు నిజంగా దేవుడే అయితే భీమా



రావు పాలేరే అయ్యేవాడేమో!) భీమారావు హరిజన హాస్టల్లో వుంటూ స్కాలర్‌షిప్‌లతో చదువుకుని పైకి రాసాగాడు ప్రసాదు బాబుకూడా మంచివాడుగానే రూపొందాడు ఒక్క చదువు విషయంలో మినహాయిస్తే తప్ప!

భీమారావు ప్రసాదుబాబు ఇద్దరూ మంచి స్నేహితులయ్యారు. భీమారావు కష్టపడి ఇంకా పై చదువులు చదవాలని తహతహలాడుతూండేవాడు. ప్రసాదు బాబు మాత్రం "ఈ వెధవ కట్నాల కోసం ఇంకా ఎంతకాలం చదవాలి" అని విసుక్కుంటూ చదివేవాడు. భీమారావు స్వయానా తన పాలేరు కొడుకైనా. అంటరానివాడైనా "అతనితోటే స్నేహం చేస్తే బాగుపడతావని" ప్రసాదుబాబుతో పూర్ణచంద్రరావుగారు ఎల్లప్పుడూ అంటూ వుండేవారు.

"ప్రసాదుబాబు కంటే ఎక్కువ మార్కులు నీకెందుకురా? కనీసం ఒండు మార్కులైనా తక్కువ తెచ్చుకోరా" అని వీరేశు ఎంత బతిమిలాడినా వినకుండా భీమారావు అన్నీ ఫస్టుమార్కులు తెచ్చుకునేవాడు.

భీమారావు. ప్రసాదుబాబు హైస్కూళ్ళు వదిలి కాలేజీకి వచ్చారు. కొన్నాళ్ళకి కాలేజీ చదువులు కూడా పూర్తయ్యాయి.

భీమారావు వున్నత విద్యకి వుపక్రమించాడు.

ప్రసాదుబాబు మాత్రం పై చదువు చచ్చినా చదవనన్నాడు "కట్నంకోసమైనా చదవరా" అని పూర్ణచంద్రరావుగారు ప్రాధేయపడ్డారు.

"నాన్నా ఈ కట్నం పిచ్చి సమాజానికొక పిశాచం. సమాజానికిపట్టిన ఇలాంటి పీడల్ని విరగడచేయాలంటే ఒకటే మార్గం! మన పాలేరు వీరేశు కూతురు మల్లి నేను పెళ్ళి చేసుకుంటాను" అన్నాడు ప్రసాదుబాబు.

"పాలేరు కూతురైనా సరే మల్లిలాంటి పిల్ల నాకు కూతురైతె నాకూ సంతోషమే!" అని వెంటనే ఒప్పుకున్నారు పూర్ణచంద్ర రావుగారు

"ఈ పెళ్ళి జరగటానికి వీల్లేదు" అని అడ్డొచ్చి "నాయనా ప్రసాదూ! మల్లి నీచెల్లి! నువ్వు నా కొడుకువి. భీమారావు పూర్ణచంద్రరావు గారబ్బాయి మీరిద్దరు పుట్టిన వెంటనే మిమ్మల్ని మార్చేశాను. నిన్ను భూస్వామిగా, భీమారావుని పాలేరుగా మారుద్దామనుకున్నాను. కానీ ఇద్దరూ మంచివాళ్ళుగానె మారారు. ఆఖరికి ఇన్ని తరాల తర్వాతనైనా పూర్ణచంద్రరావుగారు కూడా మారిపోయారు. దేశంలో అందరూ ఇలాగ మారే మంచి రోజు ఎప్పుడు వస్తుందో" అన్నాడు వీరేశు

"వీరేశూ! నువ్వు నా కొడుకుని వుత్త ముడ్ని చేశావు. నీ కొడుకు గారాబంవల్ల డబ్బువల్ల చదువు అంటకపోయినా మొత్తానికి మంచివాడుగా తయారయ్యాడు! చూశావా; మనుషులంతా ఒక్కటే. వాళ్ళు పెరిగిన వాతావరణమే వాళ్ళని తీర్చి దిద్దుతుంది" అన్నారు పూర్ణచంద్రరావుగారు.

"నాకీ రోజునుంచి ఇద్దరన్నయ్యలు" అంది మల్లి.

నల్లి కుట్టింది. నా కల చెదిరిపోయింది. పడక్కుర్చీ నిండా నల్లులే?

[నీతి :—నల్లుల్లా సమాజాన్ని పట్టి పీడిస్తున్న కుల తత్వాన్ని నిర్మూలించవలెను ]

— తంబు